# పోలింగ్ సరళిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, అబ్జర్వర్

**- ఓటు వేసిన 65 ఏళ్ల కిష్టమ్మతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి**






**మన మహతి న్యూస్ మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి (ఫిబ్రవరి 11):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని మున్సిపాలిటీలు మరియు మున్సిపల్ కార్పొరేషన్ల సాధారణ ఎన్నికలు–2026 ప్రక్రియ బుధవారం ప్రశాంతంగా కొనసాగింది. జిల్లాలోని మూడుచింతలపల్లి, ఆలియాబాదు, ఎల్లంపేట్ మున్సిపాలిటీల్లో జరుగుతున్న ఓటింగ్ సరళిని సాధారణ ఎన్నికల పరిశీలకులు నిర్మల కాంతి వెస్లీ గారితో కలిసి జిల్లా కలెక్టర్ మను చౌదరి స్వయంగా పర్యవేక్షించారు.పోలింగ్ కేంద్రాల తనిఖీ:బుధవారం ఉదయం నుంచి అధికారులు వివిధ ప్రాంతాల్లో పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు: ఆలియాబాదు: జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని పోలింగ్ బూత్‌లను తనిఖీ చేశారు. మూడుచింతలపల్లి: జగ్గన్‌గూడలోని జిల్లా పరిషత్ హైస్కూల్ కేంద్రాన్ని సందర్శించారు. ఎల్లంపేట్: రాజబొల్లారంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు.అధికారులకు సూచనలు:ఈ సందర్భంగా కలెక్టర్ ప్రిసైడింగ్ అధికారులతో మాట్లాడి ఇప్పటివరకు నమోదైన ఓటింగ్ శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన మౌలిక సదుపాయాలు, వీల్ ఛైర్లు, మరియు వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా లేదా అని ఆరా తీశారు. ఎక్కడా ఎటువంటి ఆటంకాలు కలగకుండా ప్రశాంతంగా ఓటింగ్ జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఓటరుతో కలెక్టర్ ముచ్చట:రాజబొల్లారంలో ఓటు వేయడానికి వీల్ ఛైర్‌పై వచ్చిన 65 ఏళ్ల కిష్టమ్మ అనే వృద్ధురాలితో కలెక్టర్ ఆత్మీయంగా మాట్లాడారు. పేరు, వయస్సు అడిగి తెలుసుకోగా.. ఈ వయస్సులోనూ ఓటు వేయడానికి రావడం పట్ల ఆమె ఆనందం వ్యక్తం చేసింది. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యతను చాటిన ఆమె ఉత్సాహాన్ని కలెక్టర్ అభినందించారు.

# సమస్యాత్మక కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ పర్యవేక్షణ

**- ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగేలా కట్టుదిట్టమైన చర్యలు: జిల్లా కలెక్టర్ మను చౌదరి**





**మన మహతి న్యూస్ మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి (ఫిబ్రవరి 11):** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటింగ్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా మరియు శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రం నుండి ఎన్నికల సరళిని ఆయన నిశితంగా పర్యవేక్షించారు.క్షేత్రస్థాయిలో నిరంతర నిఘా:ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలో ఉన్న అత్యంత సమస్యాత్మక మరియు సున్నితమైన పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. లైవ్ వెబ్‌కాస్టింగ్: ఈ కేంద్రాలలో లైవ్ వెబ్‌కాస్టింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేసి, కంట్రోల్ రూమ్ ద్వారా క్షేత్రస్థాయి పరిస్థితులను సెకను సెకనుకు పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు.పారదర్శకత: ఓటర్లు ఎటువంటి భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి వీలుగా భారీ భద్రతతో పాటు సూక్ష్మ పరిశీలకులను నియమించినట్లు తెలిపారు.ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి, ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.

# జోగి రమేష్ ను పరామర్శించిన మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష

**- అన్ని రాష్ట్రాల్లో అంబేద్కర్ రాజ్యాంగం అమలు చేస్తుంటే!**

**- ఆంధ్ర రాష్ట్రంలో మాత్రం లోకేష్ రెడ్బుక్ రాజ్యాంగం అమలు జరుగుతుంది!**

**- వైయస్సార్సీపి మాజీ ఉప ముఖ్యమంత్రి-అంజాద్ బాషా!**

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ**



**ఇబ్రహీంపట్నం న్యూస్:ఫిబ్రవరి 12**

ఇబ్రహీంపట్నం జోగి రమేష్ ను పరామర్శించిన మాజీ ఉపముఖ్యమంత్రి అమ్జాద్ భాష ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కావాలనే వైఎస్ఆర్సిపి నాయకులు అక్రమ కేసులు,దాడులు చేస్తుంది.
రాష్ట్రం రాక్షస పాలన చేస్తున్నారు,ప్రజాస్వామ్యం మంట కలుపుతున్నారు.అన్ని రాష్ట్రాల అంబేద్కర్ రాజ్యాంగం అమలు చేస్తుంటే రాష్ట్రంలో మాత్రం లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం అమలు జరుగుతుందిపోలీసు యంత్రాగం పని చేస్తున్నదా ? అసలు పోలీసు వ్యవస్థలో ఏం జరుగుతుంది ఉన్నత అధికారులు అరాచక శక్తులకు రక్షణ కల్పించారు.శ్రీశైలం లో శివ భక్తుల పై లాఠీ ఛార్జీ అత్యంత భాదాకారం భక్తుల పై లాఠీ ఛార్జీ గుండాలకు బందోబస్తు ఇదే రాష్ట్రంలో పోలీసుల తీరు!హామీలు తుంగలో తొక్కారు ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉంది
వైస్సార్సీపీ నాయకుల పై కక్ష సాధింపే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగుతుంది.కొత్త విధానంలో పాలన నేర్పిస్తున్నారు. 2029.ఎన్నికల తర్వాత రెచ్చగొట్టిన నాయకులు పారిపోతారు కార్యకర్తలు జాగ్రత్త
గవర్నర్ రాష్ట్ర పరిస్థితి గమనించి రాష్ట్రపతి పాలనకు సిఫార్సు చేయాలి.ఎన్ని ఇబ్బందులు పెట్టినా భయపడేది లేదు వెనక్కి తగ్గేది లేదుఇదే కొనసాగితే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఉంటాయి అని వైఎస్ఆర్సిపి నాయకులు అందాజ్ బాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశాన్ని ప్రేమించే వారైతే డ్రగ్స్ కు దూరంగా ఉండాలని పిలుపునిచ్చిన

**- మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు!**







**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్:ఫిబ్రవరి.12**

దేశాన్ని ప్రేమించే వారైతే డ్రగ్స్, మత్తుకు దూరంగా ఉండాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పిలుపునిచ్చారు.మైలవరం పట్టణంలో డ్రగ్స్ పై దండయాత్ర కార్యక్రమంలో విజయవాడ సీపీ ఎస్.వి రాజశేఖరబాబు ,ఐపీఎస్,పోలీసు అధికారులతో పాటు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు బుధవారం పాల్గొన్నారు. విద్యార్థులు,ప్రజలు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా గళమెత్తారు. ప్రతిజ్ఞ చేశారు. సైకిల్ ను తొక్కి ర్యాలీలో పాల్గొన్నారు.డ్రగ్స్ వద్దు బ్రో సైకిల్ తొక్కు బ్రో సిగరెట్టు రోగానికి మొదటి మెట్టు గుట్కానరకానికి దగ్గరి దారి గంజాయి శ్మశానంలో చోటు ఖరారు డ్రగ్స్
ఆ మూడింటికీ మించి అంటూ నినదించారు.
ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి,యువకుడు తన కుటుంబానికి,ఈ దేశానికి ఉపయోగపడాలన్నది కూటమి ప్రభుత్వ ఆకాంక్ష.
గంజాయి,డ్రగ్స్ బారిన పడితే ఏదో ఒకరోజు పట్టుబడక తప్పదు. ఎన్‌డీపీఎస్ యాక్టు కింద అరెస్టయితే వారి జీవితంపై పిడుగు పడ్డట్లే కనీసం పదేళ్ల జైలు శిక్ష పడుతుంది. జీవితంలో కీలక సమయం కోల్పోతారు. డ్రగ్స్,గంజాయి,ఇతర మాదకద్రవ్యాలు యువత, విద్యార్థుల జీవితాలను చిత్తు చేస్తున్నాయి.
ఎన్నో దుష్పరిణామాలకు కారణమవుతున్నాయి.
ప్రజల భాగస్వామ్యంతో రాష్ట్రంలో డ్రగ్స్,గంజాయి వినియోగం లేకుండా చేయడమే తమ ధ్యేయమని స్పష్టం చేశారు.
డ్రగ్స్ తీసుకుంటే చేజేతులా జీవితాన్ని నాశనం చేసుకున్నట్లే. మీరు తీసుకునే డ్రగ్స్ మీకు,
మీ కుటుంబానికే కాదు సమాజానికి,దేశానికీ నష్టమే.
డ్రగ్స్‌కు దూరంగా లక్ష్య సాధనకు దగ్గరగా ఉండాలన్నారు.
గత వైసీపీ ప్రభుత్వంలో ఏపీ గంజాయి ఉత్పత్తి కేంద్రంగా,
డ్రగ్స్ దిగుమతికి చిరునామాగా మారింది.
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గంజాయి సాగు గణనీయంగా తగ్గిందన్నారు.స్నేహితులు,తెలిసినవారు ఒత్తిడి చేశారనో,ఆసక్తితోనో ఒకసారి మత్తుకు అలవాటు పడితే శారీరకంగా,మానసికంగానే కాదు మొత్తం జీవితాన్నే కోల్పోతారు.తల్లిదండ్రులు కూడా పిల్లల్ని నిరంతరం గమనిస్తూ ఉండాలి. వారి ప్రవర్తనలో తేడా కనిపిస్తే తల్లితండ్రులు వెంటనే అప్రమత్తం కావాలి.తక్షణమే వారికి కౌన్సిలింగ్ ఇచ్చి దురలవాట్లను మాన్పించాలి.అని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు సూచించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ)ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్ లో. ఓటు వేయడానికి వెళ్లి తిరిగి ఇంటికి రాగా ఇంట్లో రెండు లక్షలు బంగారు. ఆభరణాలు.చోరీ.



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం.తాళం విరగొట్టి రెండు లక్షల నగదు రెండు తులాల బంగారు ఆభరణాలు గుర్తుతెలియని వ్యక్తులు పట్టుకు వెళ్లిన సంఘటన మక్తల్ మున్సిపాలిటీ లోని 8వ వార్డులో శబరి కాలనీలో బుధవారం 11:30 గంటలకు చోటు చేసుకుంది. స్థానిక మక్తల్ పట్టణానికి చెందిన విజయ భాస్కర్ రెడ్డి దంపతులు ఓ రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి ఇంట్లో రేంటుకున్నారు. స్థానిక బజాజ్ షోరూం సేల్స్ మాన్ గా పనిచేస్తున్న విజయ భాస్కర్ రెడ్డి గత రెండు రోజులుగా షో రూమ్ లో వసూలైన నగదును ఇంట్లో బీరువా లో ఉంచిగా వాటితో పాటు చెవి పోగులు, కమ్మలు, ఉంగరం ఆభరణాలు బీరువా ఉంచామని బీరువా తలుపులు విరగొట్టి కట్టుబట్టలు చిందరవందరగా క్రింద పడేసి వెళ్లారని చెప్పారు. ఓటు వేసి ఇంటికి వచ్చి చూడగా మేన్ డోర్ కి వేసిన తాళం కనిపించలేదని అనుమానం వచ్చి ఇంట్లో వెళ్లి చూడగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేసి ఉంటారని బీరువా తలుపులు తెరిచి ఉండగా ఆందోళనకు గురయ్యారు. వెంటనే ఈ సంఘటన పై మక్తల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా సంఘటన స్థలానికి చేరుకొని ఇంటి పరిసరాలను. పరిశీలించారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎంపీపీ, బీజేపీ రాష్ట్ర నాయకుడు.



**మన మహతి న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లా** మక్తల్ మున్సిపాలిటీ లో పరిధిలోని 7వ వార్డు లోని 17వ బూతులో మక్తల్ మాజీ ఎంపిపి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుల కొండయ్య. తమ ఓటు. హక్కును. వినియోగించుకున్నారు. బుధవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్లో కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన ఆయన తమ ఓటు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ బాధ్యతగా వినియోగించుకోవాలని అన్నారు.
అవినీతి బంధుప్రీతి కి దూరంగా అభివృద్ధిని ఆశిస్తూ నీతి వంతమైన పాలన కోసం ఓటు వేసి గెలిపించుకోవాలన్నారు .ఈ ఎన్నికల్లో మక్తల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పట్టణ ప్రజలు ఓటు వేస్తున్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మరోసారి మక్తల్ మున్సిపాలిటీ పై కమలం జెండా ఎగరడం ఖాయమని కొండయ్య ధీమా వ్యక్తం చేశారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న మంత్రి వాకిటి శ్రీహరి దంపతులు





**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం. తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరి లలిత దంపతులు ఇద్దరు కుమారులతో ఏడో వార్డు 16వ పోలింగ్ బూత్ లో 12 గంటల ప్రాంతంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు ఎంతో విలువైనదని రాజ్యాంగం ప్రకారం.. భారతదేశ ప్రతీ పౌరునికి పాలకులను మనమే ఓటుతో ఎన్నుకు నే అవకాశం కల్పించిందని.. అందుకు ఓటు కలిగిన ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా వినియోగించుకోవాలన్నారు. ఓటు హక్కును.

# మక్తల్. లో ముగిసిన పోలింగ్. మొదలైన ఎగ్జిట్ పోల్స్ ఉత్కంఠ




**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్.నియోజకవర్గం.రాష్ట్రవ్యాప్త మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మక్తల్ మున్సిపాలిటీలో పోలింగ్ ప్రక్రియ ముగిసింది. మంత్రి వాకిటి శ్రీహరి సొంత నియోజకవర్గం కావడంతో ఇక్కడి ఫలితంపై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. పోలింగ్ ముగియగానే వివిధ సంస్థల ఎగ్జిట్ పోల్స్ అంచనాలు వెలువడుతుండటంతో స్థానిక ఓటర్లు, అభ్యర్థుల్లో ఉత్కంఠతో పాటు గందరగోళం కూడా నెలకొంది. ప్రధాన పార్టీల మధ్య హోరాహోరీ పోరు సాగినట్లు విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

